సీఎం సభకు మేమంతా సిద్ధం అంటూ..

ఓబులవారిపల్లె : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లెలో నిర్వహిస్తున్న సిద్ధం సభలో పాల్గొనేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మంగళవారం మండలం నుంచి ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి అధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బయలుదేరారు. వై.కోట గ్రామం నుంచి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, యల్లాయపల్లె సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి, మంగంపేట నుంచి డీఆర్‌యూసీసీ మెంబర్ తల్లెం భరత్ కుమార్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ అమరేశ్వర్, గాదెల వెంటాపురం నుంచి కొమ్మూరు నారాయణ రెడ్డి తదితర పంచాయతీల నుంచి సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సాయికిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుతంత్రలు చేసిన మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల్లో నూతన ఉత్సహంతో ఉన్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీలతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోలి పాపిరెడ్డి, ఆళ్ల ఈశ్వరయ్య, లౌడి గంగు రాజు, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రామాపురం నుంచి..

రామాపురం : మండలంలోని చిట్లూరు గ్రామం నుంచి మంగళవారం మదనపల్లె టిప్పు సుల్తాన్ మైదానంలో జరిగిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన సిద్ధం సభకు చిట్లూరు గ్రామ సర్పంచ్ భూమారపు రామాంజులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చలమారెడ్డి, నారాయణరెడ్డి, విశ్వనాథరెడ్డి, నరసింహులు అధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు తరలివెళ్లారు. అలానే మండలంలోని కసిరెడ్డిగారిపల్లె సర్పంచ్ రఘురామయ్య, ఎంపీటీసీ రేకం నారాయణల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సభకు తరిలారు. నీలంకట్రావు పేటకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం సభకు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.


ఓబులవారిపల్లె: సిద్ధం సభకు వెళుతున్న సాయికిషోర్‌రెడ్డి, నాయకులు


లక్కిరెడ్డిపల్లె: ఎంపీపీ మద్దిరేవుల ఆధ్వర్యంలో..


రామాపురం మండలం నుంచి బయలుదేరుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

చిన్నమండెం..

చిన్నమండెం : జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లెలో జరిగిన మేము సిద్ధం సభకు మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లాయి. మంగళవారం దేవనాథ రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

సుండుపల్లె నుంచి..

రాజంపేట : మదనపల్లెలో జరిగిన మేమంతా సిద్ధం సభకు సుండుపల్లె మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పార్టీ నేతలు మండల నేత యర్రపరెడ్డి అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో వెళ్లారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని కార్యకర్తలు, ప్రజలు వాహనాలు, బస్సులలో తరలిపోయారు. సిద్ధం సభకు మాజీ ఎంపీపీ అజంతమ్మ తదితర నేతలు పాల్గొన్నారు.

ఎంపీపీ మద్దిరేవుల ఆధ్వర్యంలో..

లక్కిరెడ్డిపల్లె : అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జెడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, దిన్నెపాడు వైఎస్సార్‌సీపీ యువనాయకులు గజేంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డిల ఆధ్వర్యంలో మదనపల్లెలో జరిగిన సిద్ధం సభకు వేలాది వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో సభకు తరలిన ప్రజలు

రాయచోటి : సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిమిత్తం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లెలో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభకు రాయచోటి నియోజకవర్గం కదిలి వెళ్లింది. మంగళవారం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి వెల్లువలా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె నుంచి వైఎస్సార్‌సీపీ అభిమానులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు తండోపతండాలుగా తరలివెళ్లడంతో రాయచోటి – బెంగుళూరు రహదారి జనసైన్యంతో నిండింది. సభకు ప్రయాణిస్తున్న వాహనాల సౌండ్, అభిమానుల కేరింతలతో మార్మోగింది. సభకు వెళ్తున్న ప్రజలు గ్రామాలలో గుంపులు, గుంపులుగా తోడై వాహనాలను పూజించుకొని రానున్న ఎన్నికలలో జగనన్న సీఎం కావాలంటూ నినాదాలు చేశారు. గ్రామ, మండల నాయకులు సైతం పార్టీ శ్రేణులకు నాయకత్వం వహించి సభకు వెళ్లారు. నియోజకవర్గంలోని రాయచోటి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, కౌన్సిలర్‌ల ఆధ్వర్యంలో తరిలారు. రూరల్ పరిధిలో మాజీ మండల అధ్యక్షులు పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, ఏపీఎంఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డిల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. అలాగే చిన్నమండెంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, సంబేపల్లెలో ఆవుల విష్ణు వర్ధన్‌రెడ్డి, గాలివీడు మండల కన్వీనర్ యదుభాషన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, రామాపురం మండలం నుంచి మాజీ ఎంపీపీ భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో సిద్ధం సభా ప్రాంగణానికి పార్టీ నాయకులు, అభిమానులు చేరుకున్నారు. సభకు వచ్చి తిరిగి ఇంటికి చేరుకునే వరకు బస్సులలో జాగ్రత్తలు పాటించి ప్రయాణం చేయాలని ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తగు సూచనలు, సలహాలు చేశారు.

చిట్వేలి నుంచి

చిట్వేలి : మదనపల్లెలో మంగళవారం జరిగిన మేము సిద్ధం సభకు వెళ్లే ఏర్పాట్లను మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సిద్ధం సభకు రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం నుంచి ప్రజలు తరలివెళ్లారు. మలిశెట్టి వెంకటరమణ, ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు తదితరులు సభకు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీ కార్పొరేషన్ డైరెక్టర్ గుంటి వేదవ్యాస్, శివారెడ్డి, పిచ్చిరెడ్డి, భాస్కర్ రెడ్డి, లింగం పద్మాకర్, హజరత్ రెడ్డి, నవీన్, మణి, గులాంబాషా తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు భారీగా తరలివెళ్లిన అభిమానులు, కార్యకర్తలు

సంబేపల్లె : మదనపల్లె సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం సభకు అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామ నాయకుల సహకారంతో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా యువత, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు మేము సిద్ధం అంటూ సిద్ధం సభకు వెళ్లారు.


చిన్నమండెం నుంచి..


సభకు తరలివెళుతున్న సుండుపల్లె నేతలు


గాలివీడు నుంచి సభకు తరలుతున్న నాయకులు, కార్యకర్తలు


చిట్వేలి: సభకు వెళుతున్న నాయకులు

క్లుప్తంగా

పర్యావరణంపై అవగాహన ఉండాలి

పెనగలూరు (ఓబులవారిపల్లె) : విద్యార్థులకు పర్యావరణ సంరక్షణపై అవగాహన ఉండాలని చక్రంపేట జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు గోపాలకృష్ణ తెలిపారు. మంగళవారం నేషనల్ గ్రీన్ ఎనర్జీపై విద్యార్థులకు అవగాహన కల్పించి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటడం, భూమిని సంరక్షించడం వంటి అంశాలను తెలిసుకోవాలని సూచించారు. చెట్లను పెంచినట్లయితే గ్రామాలతో పాటు జిల్లా, రాష్ట్రం, దేశంలోనూ వర్షాలు కురిసి పచ్చదనం ఉంటుందని చెప్పారు. అనంతరం నేషనల్ గ్రీన్ ఎనర్జీపై క్విజ్ కాంపిటీషన్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గ పరిశీలకుడిగా యోగీశ్వర్ రెడ్డి



ఓబులవారిపల్లె : రైల్వేకోడూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడిగా యోగీశ్వర్ రెడ్డిని నియమిస్తూ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేర రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన యోగీశ్వర్ రెడ్డిని కోడూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడిగా నియమించారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

చిన్నమండెం : ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్‌ఐ రమేష్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఎస్‌ఐ ఆధ్వర్యంలో కేంద్ర సీఆర్‌పీఎఫ్ బలగాలతో మండల కేంద్రంలోని పురవీధుల్లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలియజేశారు.

కవ్వింపులకు పాల్పడితే కఠిన చర్యలు

ఓబులవారిపల్లె : ఎన్నికల సమయంలో గ్రామాలలో శాంతియుత వాతావరణం ఉండాలని, అలా కాదని కవ్వింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ చిన్నపెద్దయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామాలలో ప్రత్యేక పోలీసు బలగాలతో ఎస్‌ఐ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ శ్రీనివాసులు, ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొన్నారు.

వన్యప్రాణుల కోసం నీటికుంట నిర్మాణం

సిద్దవటం : వన్యప్రాణుల తాగునీటి కోసం సిద్దవటం బీట్‌లో నీటికుంటను నిర్మించామని సిద్దవటం ఫారెస్టు రేంజర్ బి.కళావతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రేంజర్ మాట్లాడుతూ సిద్దవటం బీట్‌లోని దుర్గమ్మ కోన అటవీ ప్రాంతం నుంచి వన్యప్రాణులు తరచూ సిద్దవటం గ్రామ సమీపంలోని పొలాల వద్దకు, జగనన్న కాలనీ వద్దకు తాగునీటి కోసం వస్తూ ఉంటాయన్నారు. వన్యప్రాణులు గ్రామ శివారులోకి రాకుండా దుర్గమ్మ కోన అటవీ ప్రాంతంలో నీటి కుంటను నిర్మించామన్నారు. ఈ కుంటలో రెండురోజులకు ఒక్కసారి నీటిని నింపుతామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ కె.ఓబులేసు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సహకరించండి


అగ్రిల్యాబ్‌లో రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

రాజంపేట రూరల్ : మండల స్థాయిలో పని చేసే అధికారులు రైతుల సమస్యలపై దృష్టి సారించి వారికి సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ ఆదేశించారు. స్థానిక డివిజనల్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం రాజంపేట, నందలూరు, పెనగలూరు మండల వ్యవసాయ అధికారులతో ఏడీఈ రమేష్‌బాబుతో ఆయన రివ్యూ నిర్వహించారు. రైతుల కోరిక మేరకు ఏప్రిల్ 15లోపు ఆర్‌బీకేలకు జనుములు, జీలగలు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రివ్యూ అనంతరం ఎస్.ఎర్రబల్లి వద్ద నున్న ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను సందర్శించారు. అక్కడ రిజిస్టర్‌ను తనిఖీ చేయడంతోపాటు అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. టెస్టుల నిర్వహణ ఎలా కొనసాగుతుందో అడిగి తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సంబేపల్లె : మండల పరిధిలోని జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు వీరబల్లి మండలం ఎగువనగిరికి చెందిన గంగాధర్ నాయుడు ద్విచక్ర వాహనంలో కలకడ వైపు నుంచి రాయచోటికి వస్తుండగా మార్గమధ్యలోని మొటుక్కువాండ్లపల్లె క్రాస్ వద్దకు రాగానే మొటుక్కువాండ్లపల్లె హరిజనవాడకు చెందిన ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా గంగాధర్ నాయుడు ద్విచక్రవాహనం ఢీ కొనడంతో ఇరువురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పింఛన్ల పంపిణీని అడ్డుకోవడం తగదు


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేడా మధుసూదన్‌రెడ్డి, ఆకేపాటి భరత్‌రెడ్డి

సిద్దవటం : రాష్ట్రంలో వలంటీర్లు చేస్తున్న అవ్వాతాతల పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడ్డుకోవడం తగదని వైఎస్సార్‌సీపీ సిద్దవటం మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తనయుడు భరత్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని వెంకటేశ్వరపురం, జంగాలపల్లి, కమ్మపాలెం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పి.మిథున్‌రెడ్డిలను మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి నెల 1న వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి తలుపు తట్టి అవ్వాతాతలకు పెన్షన్ ఇచ్చే వారు. చంద్రబాబునాయుడు నిమ్మగడ్డ రమేష్ ద్వారా పెన్షన్‌లను వలంటీర్లు ఇవ్వకూడదని ఎన్నికల కమిషన్ నుంచి ఆర్డర్‌ను తీసుకురావడం వల్ల లబ్ధిదారులు పింఛన్లు తీసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. చంద్రబాబు కుటిల రాజకీయ ఎత్తులను ప్రజలు గమనిస్తున్నారని, వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వాపోయారు. కార్యక్రమంలో శ్రీవాణి, పల్లె సుబ్బరామిరెడ్డి, జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్.శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, డి.శివయ్య, సర్పంచ్ జానకిరామయ్య, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, కె.వి. సుబ్బయ్య, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌నూర్, వల్లిచాన్, శోభన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాన్ లోకల్‌కు టికెట్ కేటాయిస్తే సహకరించం


మాట్లాడుతున్న బీఆర్ మల్లికార్జున, నాయకులు

రాయచోటి టౌన్ : నాన్ లోకల్ వ్యక్తిని ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తే తాము ఏమాత్రం సహకరించమని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. మంగళవారం రాయచోటిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డాం. పార్టీ మనుగడ కోసం ఎంతో శ్రమించాం. ఇప్పుడు పార్టీ అధిష్టానం మా అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తిని కాకుండా మరో ప్రాంతానికి చెందిన వ్యక్తిని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులుగా ప్రకటిస్తే మేము పని చేయాలనా.. మా జిల్లాలో కష్టపడ్డ కార్యకర్తలు ఎక్కడికి పోవాలి. మా కష్టాలు ఎవరికి చెప్పుకోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. టికెట్ నాన్‌లోకల్‌కు కేటాయిస్తే తమ భవిష్యత్తు తాము చూసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాఫర్, రమణ, పఠాం ఆదాం, ఉదయ్‌కుమార్ నాయుడు, చంద్రశేఖర్, నూరుల్లా, బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా ప్రవేశాలకు ఉచిత శిక్షణ


ఉచిత శిక్షణ ఇస్తున్న అధ్యాపకులు

ఓబులవారిపల్లె : పాలిసెట్‌కు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె.వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఈ నెల 27వ తేదీన నిర్వహించే పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు తమ కళాశాలలో అనుభవం ఉన్న అధ్యాపకులచే ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. అలానే స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేస్తామని ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 25వ తేదీ వరకు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణకు హాజరు కావాలనుకునే విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలని తెలియజేశారు. పాలిసెట్ రాయాలనుకునే విద్యార్థులు ఏప్రిల్ 5లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ

సంబేపల్లె : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ రంగస్వామి తహసీల్దార్ శ్రీనివాసులతో కలిసి మంగళవారం పరిశీలించారు. మండలంలోని పోతువాండ్లపల్లి, కట్టుగుత్తపల్లి, ఎస్.సోమవారం, కడియాలవాండ్లపల్లె, వట్టంవాండ్లపల్లి, పెద్దబిడికి, దేవళంపేటలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ పలు అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని ఫ్యాన్లు, ఏర్పాటు చేయాలని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ రామాంజులు, వీఆర్‌ఓలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాబు ఉసురు.. పింఛన్‌లకు ఎసరు


తంచన్‌గా 1వ తేదీ వేకువజామునే పింఛన్‌తో ఆప్యాయంగా పలుకరించే వలంటీర్ 10 గంటలు అయినా కనిపించలేదు. దీంతో అవ్వాతాతలు, వితంతు, దివ్యాంగ పింఛన్ లబ్ధిదారుల మోములు చిన్నబోయాయి. రూ.3000 తమ అవసరాలకు అందుతాయి అనుకునేలోపే వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీకి టీడీపీ కుటిల రాజకీయంతో మోకాలడ్డు వేశాయని తెలియడంతో.. చంద్రబాబు తన నీచ రాజకీయాలకు తమను బలి పశువులు చేస్తున్నారన్న ఆక్రోశాలు పెల్లుబిక్కాయి. గత ప్రభుత్వంలో గంటల తరబడి పింఛన్‌ల కోసం పడిగాపులు కాసేవారమని, ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో ఇంటికే రావటాన్ని ఓర్వలేని చంద్రబాబు తమను మరోసారి పింఛన్‌ల కోసం రోడ్డుకు లాగుతున్నారని వాపోయారు. పింఛన్‌ల పంపిణీ జాప్యంతో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వారి మాటల్లోనే.. – సాక్షి, నెట్‌వర్క్



ఈమె పేరు దన్యాసి వాసమ్మ వీరబల్లె మండల పరిధిలోని కెఎంపల్లెలో నివాసిస్తోంది. ఈమె వయస్సు 80 ఏళ్ల పైమాటే.. ఊతకర్ర సాయంతోనూ నడవలేని పరిస్థితి. ఆమెకు ప్రతి నెల 1వతేదీ తెల్లవారగానే నిద్రలేపి పెన్షన్ ఇచ్చేవారు వలంటీర్లు. ఆ డబ్బుతో ఆమె నెలవారీ మందులు, కావాల్సిన సరుకులు తీసుకొని హాయిగా జీవించేది. ఈ సమయంలో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు తన మనుషులతో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి పింఛన్ అందకుండా చేయడంతో ఇప్పుడు పెన్షన్ కోసం సుమారు రెండు కిలోమీటర్లకు పైగా దూరంలోని సచివాలయానికి మండే ఎండలో నడిచి వెళ్లి తెచ్చుకోవడం ఎలా అని ఆందోళన చెందుతోంది. ఈ వయసులో ఎండలకు వెళితే తమకు ఏమైనా జరిగితే తమను పట్టించుకునేవారు ఎవరని ఆవేదన వ్యక్తం చేస్తోంది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ల పద్ధతి ద్వారానే ఇస్తే తమకు బాగుంటుందని తెలియజేసింది.



ఈ వృద్ధుని పేరు బొలిగోర్ల వెంకట్రమణ సంబేపల్లె మండలంలోని రోడ్డువారి గొల్లపల్లెలో నివాసం ఉంటున్నాడు. ప్రతి నెల వచ్చే రూ.3000 పింఛన్ సొమ్ముతో జీవనం సాగిస్తున్నాడు. ఈయన వయస్సు 87 ఈయన మనవడు నాగేంద్ర, మనవరాలు పద్మావతిలకు మతిస్థిమితం లేదు. వీరికి నెలనెల వచ్చే పింఛనే ఆధారం. యథావిధిగా ఈ నెల పింఛన్ వస్తుందని గంపెడు ఆశతో ఎదురు చూస్తున్న వీరికి వలంటీర్ పింఛన్ ఇప్పుడే రాదన్న విషయాన్ని తెలపడంతో ఆవేదనకు గురయ్యాడు. మాకు ఇంటికి పింఛన్ అందకున్నా చేసిన టీడీపీ నాయకులకు బుద్ధిచెబుతాం. నడవలేని స్థితిలో ఉన్న మేము సచివాలయానికి వెళ్లి పింఛన్ తెచ్చుకోలేం. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతాడు.. మా ఇంటికే పింఛన్ వస్తుంది.



ఈమె పేరు గాలివీటి అంజలి. ఊరు లక్కిరెడ్డిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా. ఈమెకు మతిస్థిమితం లేక ఇంట్లోనే ఉంటోంది. ఈమెకు దివ్యాంగ పింఛన్‌ను వలంటీర్ ప్రతి నెల ఒకటో తేదీనే తంచన్‌గా తెచ్చి ఇచ్చేవారు. ఏప్రిల్ నెలలో వలంటీర్ ఇంటికి రాకపోవడంతో పెన్షన్ కోసం ఈమె వలంటీర్ ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వాలని కోరింది. వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ విధానాన్ని ఆపాలంటూ ప్రతిపక్ష నేత చంద్రబాబు తన మనషితో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారని, దీంతో ఎన్నికలు అయ్యే వరకు పింఛన్ పంపిణీ చేయలేమంటూ తెలియజేయడంతో దిక్కుతోచని స్థితి ఆమె ఇంటి బాట పట్టింది. ఎప్పుడు పింఛన్ వస్తుందో ఏమో అంటూ తెలియని పరిస్థితిలో అంజలి ఉండటం గమనార్హం.

చంద్రబాబు కష్టాలు తెచ్చాడు



నా పేరు ఆమూరి అనంతమ్మ నా వయస్సు 76 సంవత్సరాలు. మా ఊరు ఆమూరోళ్లపల్లె. ఈ వయసులో మాకు చంద్రబాబు ఎన్ని కష్టాలు తెచ్చాడు నాయనా.. ముసలివారినా ఆయన ఇబ్బందులు పెట్టేది. మాబోటోళ్లను ఇబ్బంది పెట్టడం మంచి కాదు. ముసలితనంలో ఉన్న ఆయనకు తెలియదా మాలాంటి వారి పరిస్థితి. మాకు జగన్ బాబు పెట్టిన వలంటీర్ల ద్వారా తెల్లవారగానే చేతికి పెన్షన్ డబ్బులు ఇప్పించేవాడు. నిన్న నుంచి పెన్షన్ కోసం ఎదురు చూస్తుంటే వలంటీర్ రాలేదు. ఈ నెల పింఛన్ కోసం నాలుగు కి.మీ.ల దూరంలోని సచివాలయానికి వెళ్లాలంటా.. ఇప్పుడు అంత దూరం ఎలా వెళ్లాలి. మాకు వలంటీర్‌ల ద్వారా పింఛన్ ఇస్తేనే బాగుంటుంది.

– ఊమూరి అనంతమ్మ, రాయచోటి

మండుటెండల్లో వెళ్లలేం



ప్రతి నెలా వలంటీర్ పింఛన్‌ను ఇంటికి తెచ్చి ఇచ్చేవాడు. ఎందుకో పింఛన్ ఇంతవరకు రాలేదు. ఈ విషయమై వలంటీర్‌ను అడుగగా ఇక నుంచి పింఛన్ ఇంటికి రాదు.. మీరే సచివాలయానికి వెళ్లి తెచ్చుకోవాలని చెప్పాడు. జగనన్న పాలనలో పింఛన్ ఇంటికి తెచ్చి ఇచ్చేవారు. మరలా మేమే సచివాలయానికి వెళ్లి పింఛన్ తెచ్చుకోవాలంటే ఎలా అని చింతల చెలిక గ్రామానికి చెందిన తుర్రా రాజమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. మండే ఎండలకు కిలోమీటర్ల దూరం వెళ్లి పింఛన్ తెచ్చుకోవాలంటే మావల్ల అయ్యేపని కాదు. ఇలా చేసినవారికి మా ఉసురు తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

– తుర్రా రాజమ్మ, చింతలచెలిక, చిట్వేలి

పింఛన్ కోసం వెళ్లాలంటే భయమేస్తుంది



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ఈ ఐదేళ్లు పింఛన్ వలంటీర్లు ద్వారా ఒకటో తేదీన ఇచ్చేవారు. ఎంతో ఆదరువుగా ఉండేది. కానీ చంద్రబాబు మాపై దయలేకుండా ఫిర్యాదు చేయించడంతో ఈనెల పింఛన్ ఇంకా అందలేదు. సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకోవాలని చెబుతున్నారు. మండుటెండలో ఈ వయస్సులో సచివాలయం వద్ద పడిగాపులు కాయాలంటే భయంగా ఉంది. వలంటీర్లను ఇబ్బంది పెట్టి మమ్ములను ఇబ్బంది పెట్టడం చంద్రబాబుకు తగదు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి, పింఛన్‌లు ఇంటి దగ్గరకే రావాలని కోరుకుంటున్నా.

– బైరెడ్డి చిన్నక్క, రాఘవరాజుపురం, రైల్వేకోడూరు

చాలా బాధాకరం..



మా లాంటి పేదలకు ప్రతి నెల తెల్లవారకముందే పింఛన్‌ను వలంటీర్ వచ్చి అందించేవాడు. ప్రతి నెల మాదిరిగానే పింఛన్ కోసం ఉదయం నుంచి ఎదురు చూస్తున్నా.. వలంటీర్ ఎంతటికీ రాకపోవడంతో వలంటీర్‌ను ప్రశ్నించగా.. టీడీపీ నాయకులు వలంటీర్లతో పింఛన్ చేయొద్దని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని దీంతో వలంటీర్లు పింఛన్‌లు పంపిణీ తెలియ వచ్చిందన్నారు. నాలాంటి ముసలి వాళ్లు కార్యాలయానికి వెళ్లి పింఛన్ తీసుకోలేం. తమ కష్టపెట్టాలని ప్రతిపక్షాలు ఇలాంటి నిర్ణయం వచ్చేలా చేయడం చాలా బాధాకరం. ఇంటికి వచ్చి పథకాలు అందించడం నేరం ఎందుకవుతుందో తెలియడం లేదు. వలంటీర్‌లపై బురదజల్లడం మానాలి.

– ఎస్.సరోజమ్మ, సీఎం కొత్తపల్లె, సంబేపల్లె

మా గోడు చంద్రబాబుకు తగులుతుంది



మా గోడు చంద్రబాబుకు తప్పక తగులుతుందని దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి అన్నారు. తమకు ప్రతినెల ఒకటో తేదీన వలంటీర్లు ద్వారా ఇంటి వద్దకే వచ్చి పింఛన్ రూ. 3 వేలు వలంటీర్లు అందించేవారు. శ్రమ లేకుండా ప్రశాంతంగా పింఛన్ తీసుకుంటూ ఉన్నాం. చంద్రబాబు నాయుడు నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడంతో ఎన్నికల అధికారి వలంటీర్లను పింఛన్ పంపిణీ చేయకుండా దూరం పెట్టడం చాలా బాధాకరం. రాబోయే ఎన్నికలలో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతాం.

– మల్లు సుబ్బనరసారెడ్డి, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు, పుల్లంపేట